# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 20.08.2018.

## పని చేసి మానివేసిన న్యూస్ ఛానల్‌లో రెండు కెమెరాలను దొంగిలించిన నిందితుడి అరెస్ట్

***అతని వద్ద నుండి సుమారు రూ. 1.20 లక్షల విలువైన రెండు కెమెరాలు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థలాన్ని మరియు నేరం జరిగిన విదానాన్ని పరిశీలించిన తరువాత అక్కడ పని చేస్తున్న వారు మరియు పని చేసి మాని వేసిన వారిపైన మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది. 20.08.2018న సిసిఎస్ పోలీసులు అందిన సమాచారం మేరకు విజయవాడ, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి గొల్లపూడి సమీపంలో అనుమానంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో **మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్నేహా ప్రజా పాలన న్యూస్ పేపర్ ఆఫీసులో మారుతాళం** ఉయోగించి దొంగతనం చేసినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి సుమారు రూ. 1.20 లక్షల విలువ చేసే రెండు **పానాసోనిక్ కెమెరాలను** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...విజయవాడ, భవానీపురం, శివాలయం సెంటర్‌కు చెందిన 28 సంవత్సరాల నిందితుడు గతంలో స్నేహా ప్రజా పాలన న్యూస్ పేపర్ ఆఫీసులో పని చేసి మానివేసి ప్రస్తుతం కాళీగా ఉంటున్నాడు. జల్సాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యతంలో తను పని చేసి మానివేసిన న్యూస్ పేపర్ ఆఫీసుకు సంబంధించి మారుతాళంతో ది. 01.08.2018వ తేది రాత్రి సమయంలో దొంగతనం చేయడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితుల కదలికల పై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది. 20.08.18న విజయవాడ, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి గొల్లపూడి సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పై నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ. 1.20 లక్షల విలువ చేసే రెండు **పానాసోనిక్ కెమెరాలను** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--